సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
ఆదివారం 03, నవంబర్ 2024 పేజీలు - 8

## అర్హత గల వారు దరఖాస్తు చేసుకోండి : ఎమ్మార్వో ప్రమీల

త్రిపురారం, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఖాళీగా ఉన్న చౌక దుకాణాలకు అర్హత గలవారు దరఖాస్తు చేసుకోవాలని తాసిల్దార్ ప్రమీల కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో సత్యనారాయణపురం బీసీ, ఘంటరావుక్యాంపు ఓసి, బడాయి గడ్డ ఎస్టీ, వస్రాం తండా ఎస్టీ, త్రిపురారం 2 బీసీ, కంపసాగర్ ఓసిగా రిజర్వేషన్లు నియామకం అయినట్లు ఆమె తెలిపారు. అదేవిధముగా ఈ నెల 4వ తారీకు నుంచో 18వ తారీకు వరకు ఎమ్మార్వో ఆఫీస్‌లో సంబంధిత పత్రాలు తీసుకోవచ్చి దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. 10వ తరగతి చదవి వుండాలని అంతేకాకుండా 18 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల లోపు వయసు కలిగి వుండాలని అన్నారు. దీని ఎంపిక వ్రాత పరీక్ష 80 మార్కులకు 20 మార్కులు ఇంటర్వ్యూ మొత్తం 100 మార్కులకు ఉంటుంది అని తెలిపారు. ఎవ్వరూ అయితే దరఖాస్తు చేసుకుంటారో ఆ గ్రామానికి చెందిన వారై ఉండాలని అన్నారు.

# ఖరీఫ్ దాని సేకరణలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా సవ్యంగా నిర్వహించాలి



## వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర పౌరసరఫరాలు, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి



**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

ఈ ఖరీఫ్ ధాన్యం సేకరణలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా సవ్యంగా నిర్వహించాలని రాష్ట్ర పౌరసరఫరాలు, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. శనివారం అయన హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌరసర ఫరాల శాఖ అధికారులతో ఈ వానాకాలం ధాన్యం సేకరణ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇప్పటికే కొన్ని జిల్లాలలో పెద్ద మొత్తంలో దాన్యం వస్తున్నదని, రానున్న నెల రోజులపాటు జిల్లా కలెక్టర్లు ధాన్యం సేకరణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంత్రి అన్నారు. ఈ ఖరీఫ్‌లో రాష్ట్రవ్యాప్తంగా 150 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇది వరకే 20 వేల కోట్ల రూపాయలను ధాన్యం సేకరణకు కేటాయించడం జరిగిందని చెప్పారు. ధాన్యం సేకరణలో భాగంగా ఈ సంవత్సరం కొత్తగా మిల్లింగ్ చార్జిలను పెంచడం జరిగిందని, సన్నధాన్యానికి, దొడ్డు ధాన్యానికి ప్రత్యేక కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం, సన్నధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరిగిందని, అలాగే మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించేందుకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, కేవలం 10 శాతం బ్యాంకు గ్యారంటీ తీసుకుని ధాన్యాన్ని కేటాయించడం జరుగుతున్నదని, పక్క రాష్ట్రాలలో 100కు 100% బ్యాంక్ గ్యారంటీ తీసుకుంటున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్లు జిల్లాలలో ప్రస్తుతం ఉన్న గోడౌన్‌ల సామర్థ్యానికి అదనంగా నిలువ సామర్థ్యానికి మధ్యంతర గోడౌన్లను గుర్తించాలని కోరారు. అంతేకాక రాష్ట్రవ్యాప్తంగా 7572 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ప్రతిపాదించడం జరిగిందని, ఇంకా ఎక్కడైనా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనట్లయితే తక్షణం ప్రారంభించాలని ఆదేశించారు. ధాన్యం సేకరణలో ఎలాంటి సమస్యలు రాకుండా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ డి.ఎస్.చౌహాన్ ధాన్యం సేకరణ పై పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

## ప్రారంభమైన నాగార్జునసాగర్ టు శ్రీశైలం లాంచి విహారయాత్ర

### పర్యాటకులను కనువిందు చేయనున్న విహారయాత్ర

### లాంచీ ప్రయాణానికి జెండా ఊపి ప్రారంభించిన నందికొండ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ అన్నపూర్ణ





నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : అంతర్జాతీయ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్‌లో శనివారం నుండి నాగార్జునసాగర్ టు శ్రీశైలం వరకు కృష్ణానదిలో లాంచి విహారయాత్రను నందికొండ మున్సిపాలిటీ చైర్ పర్సన్ తిరుమల కొండ అన్నపూర్ణ లాంచనంగా జండా ఊపి లాంచి ప్రయాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ మాట్లాడుతూ పర్యాటకులంతా లాంచ్ ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకొని, నల్లమల్ల కొండల గుండ సాగే ప్రయాణం వర్ణించ లేని ఆనందాన్నిస్తుందని అన్నారు. తెలంగాణ పర్యాటక శాఖ కృష్ణానదిలో జల విహారానికి సిద్ధమైంది. ఈ మేరకు ప్రయాణికుల కోసం టూర్ ప్యాకేజీలను అందుబాటులోకి తెచ్చారు. మిగతా 2లో

## ధాన్యం వివరాలు జాప్యం చేయకుండా ట్యాబ్ ఎంట్రీ చేయాలి



### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను జాప్యం చేయకుండా ట్యాబ్ ఎంట్రీ చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. శనివారం ఆమె నల్గొండ జిల్లా, తిప్పర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, అలాగే ఇదే మండలం అంతాయగూడెం వద్ద ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ రెండు కేంద్రాలలో రైతులు, కేంద్రం నిర్వాహకులు, కూలీలు, హమాలీలతో ఆమె ధాన్యం సేకరణకు సంబంధించిన ముఖాముఖి మాట్లాడారు. వ్యవసాయ మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతు నాగయ్యతో మాట్లాడుతూ ఎన్ని రోజుల క్రితం ధాన్యాన్ని తీసుకువచ్చారని అడగగా, వారం రోజుల క్రితం ధాన్యం తేవడం జరిగిందని, తేమ ఎక్కువగా ఉన్నందున ఇక్కడే ఆరబెట్టుకుంటున్నట్లు రైతు జవాబు ఇవ్వ గా, తిరిగి వర్షం వచ్చే అవకాశం ఉన్నందున వెంటనే ధాన్యం కొనుగోలు చేసి పంపించాలని నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రంలో ఎంత మంది హమాలీలు ఉన్నారని అడగగా, కాంట్రాక్టర్ మాట్లాడుతూ 45 మంది ఉన్నారని తెలిపారు. అనంతరం కలెక్టర్ అంతాయ గూడెం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులతో మాట్లాడుతూ ఇప్పటివరకు ఎంతమంది రైతులు ధాన్యం తీసుకువచ్చారని ప్రశ్నించగా 60 మంది రైతులు వచ్చారని, 30 కాంట ఏర్పాటు చేయడం జరిగిందని, రోజు ఒక లారీ లోడుకు సంబంధించిన దాన్యం కేంద్రానికి వస్తున్నదని, ఇప్పటివరకు 500 ట్రక్ షీట్లు పంపించడం జరిగిందని తెలిపారు. అయితే వాటికి సంబంధించి ఇంకా ట్యాబ్ ఎంట్రీ చేయకపోవడంపై ధాన్యం అమ్మిన రైతులకు ప్రభుత్వం రెండు రోజుల్లోనే డబ్బులు జమ చేస్తున్నదని, అందువల్ల ఆలస్యం చేయకుండా ట్రక్ షీట్లు వాపస్ తెప్పించుకొని ట్యాబ్ ఎంట్రీలను ఎప్పటికప్పుడు వేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఈ కొనుగోలు కేంద్రం ద్వారా కొన్న ధాన్యాన్ని పరిశీలించారు. ధాన్యం చెత్త, చెదారం, మట్టి పెల్లలు లేకుండా శుభ్రంగా మిల్లులకు పంపించాలని చెప్పారు. కూలీలతో ఆమె మాట్లాడుతూ ఎక్కడినుండి వచ్చారని అడగగా బీహార్ నుండి వచ్చినట్లు తెలిపారు. తెలంగాణలో ప్రజలు పూర్తిగా ధాన్యం భోజనం పైన ఆధారపడి ఉంటారని, అందువల్ల ఎలాంటి తాలు, మట్టి పెల్లలు తేమ వంటివి లేకుండా ధాన్యాన్ని శుభ్రం చేసి పంపించాలని ఆమె కూలీలకు సూచించారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, తహసిల్దార్, కేంద్రం నిర్వాహకులు, కలెక్టర్ వెంట ఉన్నారు.

సూర్య



# విద్యార్థుల పోరాట ఫలితమే కాస్మోటిక్ చార్జీలు పెంపు

## పాలడుగు నాగార్జున



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : దేశంలో నేడు బిజెపి ప్రభుత్వం వనేషన్ వన్ ఎలక్షన్ పేరుతో దేశ ప్రజలను నిరంకుశ పాలన వైపు తీసుకెళ్తుందని, దేశ ప్రజల సమైక్యతకు కావలసింది వన్ క్యాస్ట్ వన్ నేషన్ అని, భారత రాజ్యాంగానికి మతోన్మాద శక్తుల నుంచి ప్రమాదం పొంచి ఉందని, రాజ్యాంగ రక్షణకు యువతరం నడుం బిగించాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు. శనివారం నల్లగొండ దొడ్డి కొమురయ్య భవన్‌లో కెవిపిఎస్ జిల్లా స్థాయి సమావేశం సంఘం జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 110 దేశాల రాజ్యాంగాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి విభిన్న వైవిధ్యాలు కలిగిన దేశంలో దేశ ప్రజలందరినీ ఒకే తాటిపైన నిలబెట్టడానికి, కులం మతం భాషా ప్రాంతం అతీతంగా ప్రజలందరికీ సమాన హక్కులు ఉండే విధంగా భారత రాజ్యాంగాన్ని రూపొందించారని చెప్పారు. ప్రాచీన మనువాద సంస్కృతి సైదాంతిక భూమిక కలిగి ఉన్న ఆర్‌ఎస్‌ఎస్ కనుసన్నల్లోని బిజెపి భారత రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి అంబేద్కర్ ఆలోచనలను తుద ముట్టించటానికి కుట్రలు కుతంత్రాలు చేస్తుందని విమర్శించారు. రాజ్యాంగ రక్షణ కోసం సామాజిక శక్తులు సమైక్యం కావాలన్నారు. చట్టం ముందు అందరూ సమానులేనని భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 14 పేర్కొంటుందని చెప్పారు భారత రాజ్యాంగం భారతీయులందరికీ అర్థమయ్యే రోజు రావాలన్నారు. కేవలం న్యాయ శాస్త్ర విద్యార్థులు న్యాయవాదులకు మాత్రమే రాజ్యాంగం అర్థం కావడం ద్వారా దేశ ప్రజలందరూ మత చాందస మూఢవిశ్వాసాల మాటున ఉన్నారని చెప్పారు మత రాజ్యాలన్నీ చీకటి రాజ్యాలు అయితే భారత రాజ్యాంగం సర్వసత్తాక గణతంత్ర సామ్యవాద సోషలిస్టు భావాలను సంతరించుకుందన్నారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొస్తున్న ఆర్‌ఎస్‌ఎస్ బిజెపి అట్టడుగు వర్గాల హక్కులను కాలరాస్తుందన్నారు. ప్రశ్నిస్తే నేరంగా భావిస్తున్న రోజులని ప్రశ్నించిన మేధావులైన దబోల్కర్ ఫన్సారే కల్బుర్గి గౌరీ లంకేష్ ఇటీవల ప్రొఫెసర్ జి ఎన్ సాయి బాబా మరణానికి కూడా బీజేపీ ప్రభుత్వం హత్యగావించిందన్నారు. మతాన్ని దేవుని రాజకీయాలతో మిలితం చేస్తూ మత విద్వేషాలను రెచ్చగొట్టడం ద్వారా బిజెపి ఎంఐఎం వంటి మతోన్మాద పార్టీలు పబ్బం గడుపుకుంటున్నాయని తద్వారా ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నాయని విమర్శించారు. దేశ సమైక్యత సమగ్రతల కోసం లౌకిక విలువల కోసం నేటి యువతరం కట్టుబడి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. రాజ్యాంగం మౌలిక పునాదులుగా ఉన్న ప్రజాస్వామ్యం ఫెడరలిజం సామాజిక న్యాయం లౌకికత్వం నాలుగు మూల స్తంభాలను కాపాడుకోవాలన్నారు. ప్రస్తుత దేశానికి మతోన్మాద గండం పొంచి ఉందని రాజ్యసభ స్థానాలలో రిజర్వేషన్లతో పాటు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని తద్వారా సామాజిక న్యాయానికి బాట వేయాలని కోరారు ఎస్సీలలో క్రిమిలేయర్ పెట్టాలనే వాదనను ఆయన తిప్పి కొట్టారు దేశభక్తి అంటే శ్రమను గౌరవించడమే అని ఆయన పిలుపునిచ్చారు. అసమానతల సమాజాన్ని అంతం చేయడం ద్వారా రాజ్యాంగ యొక్క ఉన్నత్యాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో విఫలమైందన్నారు ఎస్సి లకు చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం అంబేద్కర్ అభయ హస్తం ద్వారా ఉపాధి కల్పించాలన్నారు. ఎస్సి కార్పోరేషన్ ద్వారా ఉపాధి చూపాలన్నారు దళిత అసైన్డ్ భూములకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బొట్టు శివకుమార్ దైద శ్రీను కోడి రెక్క మల్లయ్య, జిల్లా సహాయ కార్యదర్శులు పెరిక విజయ్ కుమార్ బొల్లు రవీంద్ర కుమార్ వంటేపాక కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు చిలుముల రామస్వామీ, దండు రవి, శివ లింగం, వెంకటయ్య, దోరేపల్లి మల్లయ్య రాజు, దిండి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన నాగార్జునసాగర్ టు శ్రీశైలం లాంచి విహారయాత్ర

(మొదటిపేజీ తరువాయి)

ఈ నేపథ్యంలోనే శనివారం నుంచి ఈ యాత్ర ప్రారంభించారు. నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ టూ శ్రీశైలం లాంచ్ ప్రయాణాన్ని ప్రారంభమైంది. సాయంత్రానికి లాంచ్ శ్రీశైలం చేరుకోనుంది. దర్శనం అనంతరం రేపు మళ్లీ లాంచ్ తిరిగి సాగర్‌కు చేరుకొనుంది. సుమారు 100 మంది టూరిస్టులతో పల్గుణ లాంచ్ బయలుదేరింది. కృష్ణమ్మ పరవళ్లు మరోవైపు చుట్టూ కొండలు ఇంకొంచెం ముందుకు వెళితే నలమల్ల అడవి అందాలు ఒకటి కాదు ఎన్నో ప్రకృతి అందాలు. అదే సమయంలో, నాగార్జునసాగర్ నుండి శ్రీశైలం వరకు లాంచి ప్రయాణం చేయవచ్చు. ఇందుకోసం తెలంగాణ టూరిజం ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించింది. నాగార్జున సాగర్ నుండి శ్రీశైలం వరకు టూర్ ప్యాకేజీ నవంబర్ 2, 2024 నుండి అందుబాటులో ఉంటుంది. ఎక్కువ మంది ప్రయాణికులు ప్రయాణించేందుకు వీలుగా డబుల్ డెక్కర్ స్టైల్ ఏసి లాంచ్ ఏర్పాటు చేయబడింది. ఈ ప్రయోగాన్ని పెద్దలకు రూ.2 వేలుగా నిర్ణయించారు. పిల్లలకు 1,600 ఇది సింగిల్ వేకి మాత్రమే వర్తిస్తుందని టూరిజం అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పెద్దలకు రౌండప్ టూర్ ప్యాకేజీ రూ.3000, పిల్లలకు రూ. 2400గా నిర్ణయించారు. ఈ ప్యాకేజీని ఎంపిక చేసుకుంటే సాగర్ నుండి శ్రీశైలం, శ్రీశైలం నుండి సాగర్ వరకు లాంచీ ద్వారా చేరుకోవచ్చు. ఈ ప్యాకేజీని బుక్ చేసుకోవడానికి https://tourism.telangana.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించండి. లేదా 9848540371 లేదా 9848306435ను సంప్రదించండి. మీరు marketing@tgtdc.inకు కూడా మెయిల్ చేయవచ్చు. మరోవైపు అక్టోబర్ 26 నుంచి నాగర్ కర్నూల్ జిల్లా సోమశిల నుంచి శ్రీశైలానికి లాంచ్ జర్నీ కూడా అందుబాటులోకి రానుంది. దీనికి కూడా పైన పేర్కొన్న టిక్కెట్ ధరలు వర్తిస్తాయి. ఈ ప్రయాణానికి దాదాపు 6 నుండి 7 గంటల సమయం పడుతుంది. అని టూరిజం అధికారులు పేర్కొన్నారు.

# 4న కోదాడ, హుజుర్‌నగర్ నియోజకవర్గాలలో అభివృద్ధి పనుల పై మంత్రి ఉత్తమ్ సమీక్ష సమావేశం



కోదాడ, మేజర్‌న్యూస్ : సోమవారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, సమక్షంలో కోదాడలోని మేళ్లచెరువు కాశినాథం ఫంక్షన్ హాల్‌లో కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం జరగనున్నట్లు మంత్రి, ఎమ్మెల్యే కార్యాలయాల నుండి ప్రకటన వెలబుచ్చారు. మధ్యాహ్నం 2-3 గంటల వరకు ఇరిగేషన్, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంల పై సమీక్ష. మధ్యాహ్నం 3-4గంటల వరకు ధాన్యం కొనుగోలు, సేకరణ పై సమీక్ష, సాయంత్రం 4-5 గంటల వరకు రోడ్డు, భవనాలు శాఖపై సమీక్ష, సాయంత్రం 5-6 గంటల వరకు పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ పై సమీక్ష, సాయంత్రం 6-7 గంటల వరకు విద్యుత్ మరియు విద్యాశాఖల పై సమీక్ష. సాయంత్రం 7-7.30 గంటల వరకు డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ ట్రస్ట్ పై సమీక్ష, సాయంత్రం 7.30-8 గంటల వరకు వైద్య ఆరోగ్య శాఖలపై సమీక్ష జరపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రస్తుత, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ హోదాలో ఉన్న నాయకులు, కార్యకర్తలు అధికారులు హాజరు కావాలని కోరారు.

# కార్తీక మాసం మొదటి రోజు అయ్యప్పలకు అన్నదానం

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామ నివాసి కాటూరి వెంకటేష్ ధర్మపత్ని కుసుమ వారి కూతురు దీక్షిత కార్తీక మాసం మొదటి రోజు సందర్భంగా అన్న ప్రసన్న కార్యక్రమం గడ్డిపల్లి అయ్యప్ప స్వామి దేవాలయంలో వందమంది అయ్యప్పలకు సన్నిధానంలో ఉన్న అయ్యప్ప స్వాములకు అయ్యప్ప స్వాములకు తీర్థప్రసాదాలు అన్న ప్రసన్న కార్యక్రమము ఏర్పాటు చేసినారు అన్ని దానముల కన్నా అన్నదానం మహా గొప్పదని హరిహరపుత్ర అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసే అవకాశం రావడం చాలా సంతోషకరమని ఆ అయ్యప్ప స్వామి ఆశీర్వాదాలు మా కుటుంబం పై మాపై ఉండాలని ఆయన అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసి కాటూరి వెంకటేష్ దంపతులు అయ్యప్ప స్వాములకు నమస్కరించినారు వారికి వారి కుటుంబ సభ్యులకు అయ్యప్ప ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అయ్యప్ప స్వాములు కాటూరి వెంకటేష్ ధర్మపత్ని కుసుమ వారి కూతురు దీక్షిత కుటుంబ సభ్యులను అయ్యప్ప స్వాములు ఆశీర్వదించినారు. కార్తీక మాసం మొదటి రోజు సందర్భంగా గడ్డిపల్లి అయ్యప్ప స్వామి దేవాలయంలో దేవాలయ ప్రత్యేక తాంత్రిక పూజారి పల్ల శ్రీనివాస్ తాంత్రి:(దుబాయ్ శ్రీనివాస్ తాంత్రి) గడ్డిపల్లి, ఎర్రగుంట, ధూపహాడ్, లింగాల వివిధ గ్రామాల అయ్యప్ప స్వామి మాల ధారణ స్వాములకు మాలలు వేసి ఆశీర్వదించినారు అయ్యప్ప స్వామి పూజా విధానాలను వివరించినారు కార్యక్రమంలో మాలాధారణ స్వాములు మాల ధరించిన అయ్యప్ప స్వాములు భారీగా పాల్గొన్నారు.



# ప్రమాదకరంగా దోర్నాలబావి మూలమలుపు

## రోడ్డుకి ఇరువైపులా చెట్లను తొలగించిన అల్వాల్ రెడీ



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మర్రిగూడ మండల కేంద్రం నుండి కొండూరు వెళ్లే సింగిల్ రోడ్డుకు ఇరువైపులా దట్టమైన చెట్లను కమ్ముకుని వాహనదారులకు తీవ్ర ఇబ్బందిగా మారిపోయింది. ఆ రహదారిలో దోర్నాల బావి మూలమలుపు అంటే అత్యంత ప్రమాదకరంగా మారింది. వాహనదారులు ఆదమరిస్తే అంతే సంగతులు. బావి మూలమలుపు వద్ద ఈ మధ్యకాలంలో ఒకరు మృత్యువాత పడిన విషయం తెలిసిందే. కమ్ముకొస్తున్న చెట్లతో ఎదురుగా వచ్చే వాహనాలను గుర్తించక ప్రమాదాలు నిత్యకృత్యమయ్యాయి. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ యూత్ నాయకులు కొడాల అల్వాల్ రెడ్డి శనివారం జెసిబితో చెట్లను తొలగించే కార్యక్రమాన్ని యుద్ధ ప్రాతిపదికన నిర్వహించారు. కొత్తగూడెం వెళ్లే రహదారి నుండి మర్రిగూడ గాయత్రి స్కూల్ వరకు రోడ్డు కిరువైపులా చెట్లను తొలగించారు. అల్వాల్ రెడ్డి చేసినటువంటి ఇటువంటి కార్యక్రమానికి ఇటు వాహనదారులు మర్రిగూడ, కొండూరు, కొత్తగూడ గ్రామ ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# 5న ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయండి

## ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్‌లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఈ నెల 5న హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ అన్నారు. శనివారం భూదాన్‌పోచంపల్లి మున్సిపల్ కేంద్రంలో ధర్నాకు సంబంధించిన గోడపత్రికలను ముఖ్య నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆటో మరియు క్యాబ్ డ్రైవర్లకు సంవత్సరానికి 12వేలు మరియు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కానీ అధికారంలోకి వచ్చి నేటికీ 11నెలలు కావస్తున్నా నేటికీ ఇచ్చిన హామీను అమలు చేయడం లేదని ఆయన ఆరోపించారు. మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో ప్రయాణికులు ఎవ్వరు ఆటోలు ఎక్కకపోవడంతో ఆటో కార్మికుల కుటుంబాలు గడవడం చాలా కష్టంగా ఉందని ఆయన అన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆలోచన చేసి ప్రతి నెల ఆటో డ్రైవర్ల కుటుంబాలకు నెలకు 10 వేలు ఇచ్చి ఆదుకోవాలని, రవాణా రంగా కార్మిక కోసం సంక్షేమ ఏర్పాటు చేయాలని, 2019 మోటార్ వాహన చట్టాన్ని రద్దు చేయాలని, యాక్సిడెంట్ బీమా 10 లక్షలు చెల్లించాలని, ఆటోలకు రాష్ట్ర ప్రభుత్వమే ఇన్సూరెన్స్ చెల్లించాలని, 50 సంవత్సరాల పైబడిన డ్రైవర్లకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 5వ తేదీన ఇందిరా పార్క్ వద్ద ఆటో యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో జరిగే ధర్నాకు యాదాద్రి భువనగిరి జిల్లా నుండి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు గనబోయిన వెంకటేష్, భవన నిర్మాణ కార్మిక సంఘ మండల అధ్యక్షులు చేరాల లింగయ్య, కొండమడుగు బాలయ్య, ఆటో యూనియన్ అధ్యక్షులు కొండమడుగు సత్తయ్య, మల్లేష్, సహాదేవ్, నాగయ్య, రమేష్, కిరణ్, కుమార్, బిక్షపతి, ప్రేమ కుమార్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# పనీర్ తయారు కేంద్రం పై ఎస్ఓటీ దాడి



యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్ : యాదగిరిగుట్టలో ఎటువంటి లైసెన్స్ పర్మిషన్ లేకుండా నడుస్తున్న పనీర్ తయారు కేంద్రం పై ఎస్ఓటీ దాడి, మున్నా మియా అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా అతను ఫుడ్ లైసెన్స్, ట్రేడ్ లైసెన్స్ లేకుండా అపరి శుభ్ర వాతావరణంలో పెద్ద ఎత్తున పనీర్ తయారు చేసి, సికింద్రాబాద్ పికెట్‌లో ఉండే ఉదయ్ అను పనీర్ డీలర్ ద్వారా మారెడ్‌పల్లీ, అల్వాల్‌లో గల సంతోష్ ధాబా, ఖార్కానాలో గల శాంతి ధాబా మరియు ఇతర హోటల్ లకు విక్రయిస్తున్నట్లు విచారణలో తెలిసినది. పోలీసు వారు హోటల్ యజమానులకు లైసెన్స్ లేని తయారు కేంద్రాల వద్ద ముడి సరకు కొని కూడదని హెచ్చరించటం జరిగినది అలాగే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి లైసెన్స్ లేని అపరి శుభ్ర తయారు కేంద్రాల గురించి పోలీసు వారికి తెలియజేయమని కోరడమైనది.

# ఆగి ఉన్న ప్రైవేటు బస్సులు వెనుక నుండి ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు

## 30 మందికి గాయాలు




కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణంలోని కట్టకొమ్ముగూడెం క్రాస్ రోడ్డు వద్ద జాతీయ రహదారి 65 పై ప్రవేట్ ట్రావెల్స్ బస్ ను వెనక నుండి టీఎస్ ఆర్టీసీ బస్ ఢీకొట్టిన సంఘటన శనివారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విజయవాడ నుండి హైదరాబాద్ వెళ్తున్న ప్రైవేట్ బస్సు రోడ్డు పక్కన ఆగి ఉండగా వెనక నుండి వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో బస్సులో ప్రయాణిస్తున్న 30 మందికి గాయాలు కాగా, నలుగురు పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలిపారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రెండు బస్సులు ఢీకొనడంతో రహదారి పై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు సకాలంలో అక్కడ చేరుకొని క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి ట్రాఫిక్కును క్రమబద్ధీకరించారు.

# హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన రామన్నపేట బార్ అసోసియేషన్ సభ్యులు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : హైకోర్టు జస్టిస్ కునూరు లక్ష్మణ్‌ను వారి స్వగ్రామంలో వారి ఇంటి వద్ద రామన్నపేట బార్ అసోసియేషన్ సభ్యులు దీపావళి సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి సబ్ కోర్టు ప్రారంభోత్సవానికిను వారికి ఆహ్వానం అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు, ఎంఏ.మజీద్, సీనియర్ న్యాయవాదులు, పి.అశోక్ కుమార్, జినుకల ప్రభాకర్, ఉయ్యాల హనుమంత్ గౌడ్, బి.డేవిడ్, నకిరేకంటి మొగులయ్య, నోముల స్వామి, దినేష్ కుమార్, యాదాసు యాదయ్య, సుక్క శ్రవణ్ కుమార్, దంతురి సత్తయ్య, మామిడి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఇంద్రపాల్ నగరంలో

# మూసి కాల్వను పరిశీలించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



రామన్నపేట, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసి ప్రక్షాళనలో భాగంగా శనివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నెమలికాల్వ నుండి ఇంద్రపాల్‌నగరం వరకు అసిఫ్ నగర్ కాల్వను పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మూసి కాలుష్యంతో మండలంలోని మండలంలోనే పెద్ద చెర్వు అయినటువంటి ఇంద్రపాల్ నగరం చెర్వు తీవ్రంగా నష్టపోతుందని మూసి పునర్జీవంతో ఈ ప్రాంతాన్ని కాలుష్యం నుంచి విముక్తి చేయాలంటూ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీజిల్లా నాయకులు, పూస బాల కిషన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దగొని వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ గర్దాసు సురేష్.మందడి గోపాల్ రెడ్డి, మండల జానీ, రుద్రాల గోపాల్ చిన్నపాక స్వామి, చిన్నపాక ప్రభాకర్, వరికుప్పల రాజమల్లు, నక్క వెంకటేష్, మిర్యాల వెంకన్న, మంటి మల్లేష్, గర్దాసు రాఘవులు, పలుగుల మల్లేష్, రాధరపు మహేష్, నల్ల ఎల్లేష్, బట్టు విజయ్, పుట్టల నరసింహ, ఉల్లె కృష్ణ మేకల నరేష్, బంగారిగల్ల దాని, గార్దసు వేణు రుద్రాల విక్కీ, పబ్బు మచ్చేందర్, కేస సాయి, మొల్క సాయి, కేస సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్లంకిలో అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా అఖిలపక్షం ఆధ్వర్యంలో నిరాహార దీక్ష

రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేట, కొమ్మయిగూడెం సిరిపురం పరిధిలో అంబుజా సిమెంట్ పరిశ్రమ పెట్టే నిర్ణయాన్ని యాజమాన్యం వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరుతూ వెల్లంకి గ్రామ అఖిలపక్షం నాయకులు గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు. శనివారం గ్రామంలో ఏర్పాటు చేసిననిరాహార దీక్షలో తెలుగు దేశం పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు నకిరేకంటి గణేష్, పోచబోయిన మల్లేష్, డిబిఎస్ నియోజవర్గ అధ్యక్షులు నాయకులు గునీ రాజు, జనసేన మండల పార్టీ నాయకులు తూడి సంజయ్, సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి అవనగంటి నాగేష్, డీఎస్పీ నాయకులు నకిరేకంటి నరేందర్ టిఎన్ఎస్ఎఫ్ మండల నాయకులు కుర్మా మహేందర్, తీన్మార్ మల్లన్న టీం కాకి శ్రీకాంత్, కట్ట మహేందర్, గుర్రం మహేష్, బండ్ల హరిశ్, తాటిపాముల శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మాజీ TNSF రాష్ట్ర కార్యనిర్వాణ కార్యదర్శి నకిరేకంటి గణేష్ సభాధ్యక్షులగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ వేదిక కన్వీనర్ పెంటయ్య, కో కన్వీనర్ ఎండి రెహాన్, నకరికంటి గణేష్,ఎండి ఫజిల్ బేగ్, గునీ రాజు, నకిరేకంటి నరేందర్, అవనగంటి నాగేష్ మాట్లాడుతూ అంబుజా సిమెంటు ఫ్యాక్టరీ వల్ల అన్ని రకాలుగా, ప్రజలందరికి నష్టమే తప్ప ఎలాంటి ప్రయోజనం లేదని, రైతులు పండించె వరి, పత్తి లాంటి పంటలకు, దుమ్ము ధూళి వారు పెట్టిన పెట్టుబడి కూడ వచ్చే పరిస్థితి ఉండదని, పంట కూడా పూర్తిగా నష్టాల బారిన పడే ప్రమాదం ఉందని, ప్రధానంగా సిమెంటు ఫ్యాక్టరీ ద్వారా వచ్చే పొగ, యాష్ పౌడర్ గాలిలో కలుస్తుంది కావున వాయు కాలుష్యం ఏర్పడి, శ్వాసకోశ వ్యాధులు వస్తాయని, ఇప్పుడున్న కల్తీ వస్తువులతో తినే తిండి, నీరు కలుషితం అయ్యి రకరకాల రోగాలబారిన పడుతుంటె, ఇప్పుడు ఈ సిమెంటు ఫ్యాక్టరీ ద్వారా వాయు కాలుష్యం ఏర్పడి మనిషి ప్రాణాలకు ముప్పు ఏర్పడే ప్రమాదముందని, ఫ్యాక్టరీ ద్వారా వాయు కాలుష్యం ఏర్పడిదంటె ఊపిరితిత్తులకు ఇనఫెక్షన్స్ వచ్చి ఆరోగ్యాలకు, ప్రాణాలకు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉన్నందున సిమెంట్ పరిశ్రమ యజమాన్యం వెంటనే ఆలోచన చేసుకొని వారి నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని ఇక్కడి ప్రాంత ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని, వారు డిమాండ్ చేశారు. ఈ దీక్షకు మద్దతుగా మాజీ ఎంపిటిసి సభ్యులు తిమ్మాపురం మహేందర్ రెడ్డి, నాయకులు మాజీ సర్పంచ్ తాళ్లపల్లి సత్తిరెడ్డి,మాజీ ఎంపిటిసి తాటిపాముల శేఖర్ గౌడ్, సిపిఎం పార్టీ అధ్యక్షులు అవనగంటి నాగేష్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిాటీపాముల పెద్దులు, గోశిక కొండల్ రెడ్డి, తాటిపాముల స్వామి, నకిరేకంటి రవీందర్, ఎడ్ల సురేందర్ రెడ్డి, తాటిపాముల శ్రీశైలం, తాటిపాముల మహేష్, తాటిపాముల రాజు, కందాల రాములు, పోలు వెంకటరెడ్డి తాటిపాముల నవీన్, వనం పురుషోత్తం, ఎక్కల్ దేవ్ దత్తు, తాటిపాముల నరేష్, ఆవనగంటి నాగేష్, అవనగంటి శీను, తాటిపాముల మల్లేష్, వనం వెంకటేష్, కొంగరి జానయ్య, కనతాల రాజశేఖర్ రెడ్డి, దోద రవీందర్ రెడ్డి, వనం హరీష్, సండ్ల స్వామి, గోరిగె లింగస్వామి, జినుక వెంకటేష్, ఉపేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి విస్తృత సమావేశ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు

రామన్నపేట, మేజర్‌న్యూస్ : ఆలేరు పట్టణ కేంద్రంలో శనివారం జరిగిన జిల్లా స్థాయి విస్తృత(కుల గణన సర్వే) సమావేశానికి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరయ్యారు. అనంతరం జరిగిన సమావేశ కార్యక్రమానికి హాజరైన, భువనగిరి ఎంపీ, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిలను కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రామన్నపేట పట్టణ అధ్యక్షులు మహమ్మద్ జమీరుద్దీన్, మహిళా మండల అధ్యక్షురాలు గాదె శోభారాణి, చౌటుప్పల్ మహిళా మండల అధ్యక్షురాలు చంద్రకళ, కాంగ్రెస్ పార్టీ నాయకులు అయ్యాడపు నర్సిరెడ్డి, మేడి అంజి తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక, ఆర్థిక సర్వేను పరిశీలించిన ఆర్డిఓ

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఎర్ర పహాడ్ గ్రామాలలో జరుగుతున్న సామాజిక, ఆర్థిక సర్వేను ఆర్డిఓ వేణుమాధవ్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే ప్రక్రియను వేగవంతంగా నిర్వహించడంతోపాటు పారదర్శకతతో హౌస్ లిస్టింగ్ పూర్తి చేయాలని ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లను ఆదేశించారు. అనంతరం ఎర్రపహాడ్ లోని ధాన్యం కొలువును కేంద్రాన్ని పరిశీలించి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ధాన్యమును కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ వెంట వెంటనేపూర్తి చేయాలని ఆదేశించారు. టార్పాలిన్, గన్ని బ్యాగులను సరిపడా కొనుగోలు కేంద్రంలో ఉంచాలని సూచించారు. వారి వెంట తహసిల్దార్ శ్రీనివాసరావు పంచాయతీ కార్యదర్శి సత్యవతి సర్వే సిబ్బంది, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు చూడి లింగారెడ్డి

నూతనకల్, మేజర్‌న్యూస్ : మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్య నిర్మాణం కోసం కృషిచేసి గ్రామ అభివృద్ధి కొరకు సర్పంచులు ఖర్చు చేసిన నిధులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఈ నెల నాలుగవ తేదీన తలపెట్టిన చలో హైదరాబాద్ పోరుబాట కార్యక్రమానికి మండలంలోని సర్పంచులందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చూడి లింగారెడ్డి కోరారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ సర్పంచులుగా గ్రామానికి సేవలు అందించి గ్రామ అభివృద్ధికై పాటుపడిన మాకు న్యాయం జరిగేలా ప్రభుత్వం స్పందించి నిధులను వెంటనే విడుదల చేయాలని,ఉన్న డబ్బులన్నీ గ్రామ అభివృద్ధికి పెట్టుబడి పెట్టి చేతిలో పైసా లేకుండా ఉన్నామని, పెట్టిన పెట్టుబడి అందక ఎంతోమంది సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే ప్రభుత్వం జాగ్రత్త వహించి నిధులను వెంటనే విడుదల చేయాలని వారు కోరారు.

# వ్యవసాయ మార్కెట్ దుకాణములకు కిరాయి ప్రాతిపదికన కేటాయింపు

## చైర్మన్ అలివేలు సంజీవరెడ్డి

చింతపల్లి, మేజర్‌న్యూస్ : వ్యవసాయ మార్కెట్ కమిటీ మాల్ వెంకటేశ్వర్ నగర్ నందు మార్కెట్ యార్డ్ ముందు భాగంలో ఉన్న14 షట్టర్లకు మార్కెట్ యార్డ్ నందు ఉన్న 25 దుకాణాలకు కిరాయి ప్రాతిపదికన కేటాయించినట్లు మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం.అలివేలు సంజీవరెడ్డి తెలిపారు. ఈరోజు శనివారం వ్యాపారస్తులు కూరగాయల వ్యాపారస్తులతో సమావేశం ఏర్పాటు చేసి బహిరంగ వేలంపాట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ప్రాంతీయ సంయుక్త ఉప సంచాలకులు మరియు మార్కెట్ డైరెక్టర్లు, ఏఎంసీ సెక్రెటరీ వేణు కుమార్, వ్యాపారస్తులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# విమాన గోపురంనకు బంగారు తాపడం కోసం భక్తుల విరాళాలు





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దివ్య విమాన గోపురమునకు బంగారు తాపడం కోసం మారేడుపల్లి వాస్తవ్యులు వెలుగపల్లి వామనరావు-సునీత దంపతులు రూ. 1,00,001 చెక్కు, ఉప్పల్‌కి చెందిన మేడిశెట్టి మాణిక్ ప్రభు-స్రవంతి దంపతులు రూ:లక్ష చెక్కును కార్య నిర్వహణాధికారి భాస్కర్ రావుకి అందజేసినారు.

# ప్రతి పేద కుటుంబాన్ని అదుకోవడమే ప్రభుత్వం లక్ష్యం

### ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రతి పేద కుటుంబాన్ని అదుకోవడమే ప్రభుత్వం లక్ష్యం అని ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కల్వకుంట్ల గ్రామానికి చెందిన మట్టిపల్లి లింగస్వామి ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరు అయిన రూ. 60,000/- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శనివారం మునుగోడు ఎమ్మెల్యే వ్యక్తిగత క్యాంప్ ఆఫీస్‌లో లబ్ధిదారునికి కుటుంబ సభ్యులకు అందజేసినారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, వేమిరెడ్డి జితేందర్ రెడ్డి, కుంభం యాదగిరి రెడ్డి, బొందు రవి, ఇరుగుదిండ్ల బిక్షం, రావుల గోపాల్, అభర్గోని యాదయ్య, చీకూరు యాదగిరి, మట్టిపల్లి శంకర్, తీగల స్వామి, వరికుప్పల వెంకన్న పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని యడవెల్లి గ్రామానికి చెందిన నెల్లుట్ల నర్సయ్య ఇటీవల మృతి చెందగా తుంగతుర్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం తుంగతుర్తి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గాజుల తిరుమలరావు ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ఒక క్వింటా బియ్యాన్ని ఆర్థిక సహాయంగా శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ వార్డు సభ్యులు గాజుల ఉపేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు వెంకన్న, సీనియర్ నాయకులు బొడ్డు సూరయ్య, నక్క వెంకన్న, తలారి దుర్గయ్య, జటంగి శ్రీను, నెల్లుట్ల మల్లయ్య, వెంకటయ్య, భయ్య ముత్తయ్య, జాను, సంకీపాంచి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కులగణన అవగాహన

### ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో బీసీ కులగణన పై అవగాహన కార్యక్రమాన్ని డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ సమాజంలోని వివిధ కుల సమూహాల మధ్య సంపద, అధికార పంపిణీలో అసమానతలు, అసమతుల్యతలను బహిర్గతం చేయడంలో కుల జన గణన ప్రాముఖ్యత ఉందన్నారు. బీసీ,వివిధ కులాలకు చెందిన ప్రతి కుటుంబం సామాజిక స్థితి, ఆదాయ, సంపద, విద్య, ఉపాది, గృహ నిర్మాణం, భూ యాజమాన్యం, రాజకీయ ప్రాతినిధ్యం వంటి వివిధ అంశాలను మదింపు చేయడం ఈ సమగ్ర సర్వేలక్ష్యమన్నారు. వివిధ కమ్యూనిటీల మధ్య అవకాశాల లభ్యతలో అసమానతలను ఖచ్చితంగా గుర్తించడం, సాక్ష్యాధారిత విధానం మరియు సంక్షేమ చర్యలకు పునాదిని సృష్టించడం దీని లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంన్నీ ప్రతి నాయకుడు, కార్యకర్త గ్రామ శాఖ అధ్యక్షులు బిఎల్‌ఎలు ప్రతి ఒక్కరు కష్టపడి గ్రామంలో ఈ కులగనునకు సహకరించాలని పిలుపునిచ్చారు. దేశ రాజకీయాలను మార్చబోయే గొప్ప కార్యక్రమం ఈ కుల గణన సర్వే అని అన్నారు అలాంటి సర్వే మన రాష్ట్రం నుండి కాంగ్రెస్ పార్టీ ప్రారంభించి దేశానికి దిక్సూచిగా నిలవాలని లక్ష్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ డిఎన్యులోని సామాజిక న్యాయం ఉందని రోగికి ఎక్స్రే చేస్తే ఏ చికిత్స చేయవచ్చును తెలుస్తుందని అలాగే సమాజానికి ఈ కుటుంబ కుల గణన సర్వే చేస్తే భారత రాజ్యాంగం అందజేసి ప్రతి ఒక్క హక్కు ప్రతి ఒక్కరికి చేరుతుందని అన్నారు. ఈ సర్వేలో 85,000 మంది ఎన్యూమరేటర్లు పాల్గొంటారని వీరు సుమారు కోటి ఇళ్లకు వెళ్లి ప్రతి వ్యక్తి గురించి వ్యక్తిగత సమాచారాన్ని సేకరిస్తారన్నారు. ప్రతి ఎన్యూమరేటర్‌కు 150 గృహాలకు ఒక సెన్సస్ ఎన్యూమరేషన్ బ్లాక్ కేటాయించారని. నవంబర్ మొదటి వారంలో ఇంటింటి సర్వేను ప్రారంభించేందుకు ఎన్యుమరేటర్లకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చి క్షేత్రస్థాయిలో నియమించనున్నారని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు.

# మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ ఎల్లప్పుడు అండగా ఉంటుంది

### కాంగ్రెస్ జిల్లా నాయకులు గాయం చంద్రశేఖర్ రెడ్డి



చివ్వేంల, మేజర్‌న్యూస్ : మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జిల్లా కాంగ్రెస్ నాయకులు గాయం శేఖర్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని చందుపట్ల (బి) గ్రామంలో ఇటీవల చనిపోయిన కెయ్యాల మారెమ్మ, భయ్యా వెంకటమ్మ, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పార్టీకి వెన్నుముక లాంటి వారినికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గుద్దేటి పెద్ద వెంకన్న, ముద్ద వెంకన్న, బొడుపుల హరికృష్ణ, రామ్, ఎల్లయ్య, అనంతుల సైదులు, కోడి ఎంకన్న, చిన్న లింగయ్య పాల్గొన్నారు.

# కాలువ ద్వారా నీళ్లు ఇవ్వటం లేదని రైతుల ఆందోళన

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : తిప్పర్తి మండలం మామిడాల గ్రామానికి రైతులు, డి 40 ఎల్ 20 ఇండ్లుర్ ఏఎమ్మార్పీ కాలువ వద్ద... పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. మామిడాల ఇండ్లూరు సర్వారం, యాపలగూడెం తదితర గ్రామాలకు ఎల్ 20 ద్వారా నీళ్లు అందివ్వకుండా ఇరిగేషన్ అధికారులు తాత్సర్యం చేస్తున్నారని అధికారులు కాలువ చివరి భూములకు నీరు అందివ్వాలనే పేరుతో మొదట ఉన్న గ్రామాలను ఎండబెడుతున్నారని ఆరోపించారు పై గ్రామాల్లో మంచినీటి బోర్లు కూడా ఎండిపోయినాయని ప్రభుత్వం అధికారులు ఏ మాత్రం పట్టించుకోవట్లేదు అని.. తమ ఆవేదన వ్యక్తం చేశారు. యాపలగూడెం సర్వారం, ఇండ్లురు గ్రామానికి ఉన్న తూములు కూడా తొలగించి.. ఆ గ్రామాల్లో చెరువులు నిండకుండా అధికారులు అడ్డుపడుతున్నారని, ప్రభుత్వం ఎలాగూ తూములు



ఏర్పాటు చేయలేదు. రైతులు స్వంత ఖర్చులతో తమ చెరువులు నింపుట పెట్టుకున్న తూములను కూడా అక్రమమని తొలగిస్తే ఎలా అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇందువల్ల రైతులు తీవ్ర మనోవేదనకు గురి అవుతున్నారని.. రైతుల పట్ల ఇలా నిరంకుశంగా వ్యవహరించడం ఏమిటని... అధికారులను నిరదీశారు.. తూములు లేకుండా ఆయా గ్రామాల చెరువులు ఎలా నింపుతారో అధికారులు తెలియజేయాలని రైతులు ప్రశ్నిస్తున్నారు. రేపటినుండి కాల్వలకు.. నీరు విడుదల చేయకపోతే... తాము పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలియజేశారు. ఇప్పటి కైనా ప్రభుత్వ పెద్దలు అధికారులు పట్టించుకొని నీటి విడుదల చేయాలని.. కోరారు. ఈ కార్యక్రమంలో బొల్లెద్దు వెంకన్న, శరత్ బాబు, చెన్నకేశవులు, నక్కన బోయిన శ్రీను, కొత్తపల్లి సైదులు, శ్రవణ్‌తోపాటు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు.

# కాలు కోల్పోయిన వారికి కృత్రిమ కాలు అందజేత

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : శాలిగౌరారం మండలం వల్లాల గ్రామానికి చెందిన షేక్ యాకుబ్ అలీ డయాబెటిక్ వ్యాధితో ఎడమ కాలు కోల్పోయాడు. లయన్స్ క్లబ్ పాస్ట్ జోన్ ఛైర్మెన్ రావిరాల అశోక్ ద్వారా యాకుబ్ అలీ పరిస్థితిని లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ చార్టబుల్ ట్రస్ట్ కు తీసుకెళ్లారు. వెంటనే సికింద్రాబాద్ జిల్లా 320 బి గవర్నర్ లయన్ రాజేంద్రప్రసాద్, డీసి లయన్ పూజా ఛబ్రియా ట్రస్ట్ లయన్ కిషోర్ ఛబ్రియా, లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు లయన్ పర్వీన్ కౌర్ లు యాకుబ్ అలీకి కుత్రిమ కాలు అందజేశారు. ఈ సందర్భంగా యాకుబ్ అలీ లయన్స్ క్లబ్ ట్రస్ట్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే వీరేశం



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : శాలిగౌరారం మండలం ఊట్కూరు గ్రామానికి చెందిన వేముల పెద్ద చంద్రయ్య అనారోగ్యంతో మరణించారు. ఈ సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శనివారం పెద్ద చంద్రయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు చామల శ్రీనివాస్, అన్నెబోయిన సుధాకర్, మాద యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షులు కుర్ర లింగయ్య, వేముల ఇద్దయ్య, వేముల గోపినాథ్, వేముల అందీప్, వేముల సాయి కుమార్, కట్లకుంట్ల రమేష్, మోదాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# నేటి బిసి గర్జనను విజయవంతం చేయండి



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : నేడు మిర్యాలగూడలో ఎన్ఎస్‌పి క్యాంప్‌లో నిర్వహించే బిసి గర్జనలో బీసీలంతా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బిసి సంఘం రాష్ట్ర నాయకులు, హైదరాబాద్, ఎల్‌బినగర్‌లోని పవన్ సాయి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ కోరారు. అయన శనివారం శాలిగౌరారంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జనాభాలో అత్యధిక జనాభా ఉన్న బిసిలకు అన్ని రంగాల్లో అన్యాయం జరుగుతుం దని ఆందోళన వ్యక్తం చేశారు. బిసిలకు చట్ట సభల్లో ప్రాధాన్యత కొరవడిందని బిసి హక్కుల సాధనకు ఛలో మిర్యాలగూడ బిసి గర్జనను విజయవంతం చేయాలని డాక్టర్ శ్రీనివాస్ కోరారు.

## రాష్ట్రా లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# డీఎస్పీ శ్రీధర్ రెడ్డికి సన్మానం



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ డిఎస్పీ శ్రీధర్ రెడ్డి భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పురస్కారాలు అందుకోవాలని తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ నాయకులు కోరారు. డిఎస్పి శ్రీధర్ రెడ్డికి కేంద్ర ప్రభుత్వం చేత ప్రతిష్టాత్మకమైన కేంద్ర హెూం మంత్రి దక్షత పురస్కారం అందుకున్న సందర్భంగా శనివారం డిఎస్పి కార్యాలయంలో అభినందనలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విధి నిర్వహణలో నిబద్ధత, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ సామాజిక సేవా రంగంలో వారు చూపిన ప్రతిభకు గుర్తింపుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారికి పురస్కారాలు అందజేయడం తమకు ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు, ఆల్ ఇండియా మోటార్ ట్రాన్స్ పోర్ట్ మేనేజింగ్ కమిటీ మెంబర్ కనగాల నాగేశ్వరరావు, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఆలేటి రాంబాబు, కోదాడ అసోసియేషన్ అధ్యక్షుడు తూనం కృష్ణ, యలమందల నరసయ్య, మడతనపల్లి నరసింహారావు, బగ్గా, భూక్యా బాబు, కృష్ణతేజ పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్లతో కలెక్టర్ సమావేశం

## రైతులకు సకాలంలో డబ్బులు చెల్లించేందుకు రైస్ మిల్లర్లు సహకరించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ వాన కాలం పండించిన ధాన్యం సేకరణ, కష్టం మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) సకాలంలో చెల్లించేందుకు జిల్లా రైస్ మిల్లర్లు సహకరించాలని కోరిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరిక మేరకు జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఏకగ్రీవంగా అంగీకరించింది. ఇదే విషయమై శనివారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో, అలాగే కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా రైస్ మిల్లర్లతో, జిల్లా కలెక్టర్, పౌరసరఫరాల అధికారులు సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం 2024 -25 ధాన్యం సేకరణ, అలాగే కష్టం మిల్లింగ్ రైస్ విషయంలో పలు మార్పులు తీసుకువచ్చిందని, ఇందులో భాగంగా సన్న రకానికి 500 రూపాయల బోనస్ ఇవ్వడం, మిల్లర్లకు మిల్లింగ్ చార్జీలు పెంచడం, సిఎంఆర్ కేటాయింపుకు మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించడం వంటివి ప్రభుత్వం నుండి వచ్చిన కొత్త నియమాలని, వీటన్నిటిపై ఇదివరకే మిల్లర్లకు తెలియజేయడం జరిగిందని, అందువల్ల వీటిని దృష్టిలో ఉంచుకొని మిల్లర్లు సాధ్యమైనంతవరకు 2024-25 దాన్యం సేకరణకు సహకరించాలని, అలాగే ధాన్యం డెలివరీ చేయడంలో,సి ఎం ఆర్ పై సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు దాన్యం కేటాయించిన 10 రోజుల్లో బ్యాంకు గ్యారంటీ సమర్పించేందుకు అండర్ టేకింగ్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఇందుకు జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు నారాయణ, మిర్యాలగూడ రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్‌లు రైస్ మిల్లర్ల తరఫున మాట్లాడుతూ సీఎంఆర్ సకాలంలో చెల్లించేందుకు మిల్లర్లకు అవసరమైన వసతులు కల్పించాలని, అలాగే 10 రోజులు ఉన్న బ్యాంకు గ్యారంటీ అండర్ టేకింగ్ సమయాన్ని 15 రోజులకు పెంచాలని, పెండింగ్ లో ఉన్న ట్రాన్స్పోర్ట్ బిల్లులు, మిల్లింగ్ చార్జెస్ చెల్లించాలని, ఇందుకు తాము ప్రభుత్వ ఆదేశాల మేరకు సీఎంఆర్ చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. అదే విధంగా బియ్యం చెల్లించే శాతాన్ని తగ్గించాలని మిల్లర్లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వీటన్నిటిపై సమీక్షించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిల్లులకు ధాన్యం పంపించిన 15 రోజుల్లో మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించేందుకు సమ్మతించారు. ఆ విధంగా తక్షణమే అండర్ టేకింగ్ లు ఇవ్వాలని కలెక్టర్ కోరగా, రైస్ మిల్లర్లు అక్కడికక్కడే జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ట్రాన్స్ పోర్ట్ చార్జీలు,మిల్లింగ్ చార్జీలు చెల్లించేందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని ఆమె తెలియజేశారు. అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్ జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్, ఎల్.డి ఎం.శ్రామిక్, నల్గొండ ఆర్డిఓ అశోక్ రెడ్డి, రైస్ మిల్లర్లు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ధాన్యం కొనుగోళ్లు ప్రారభించి మిల్లులు అలాట్‌మెంట్ చేయాలి

## తాటికొండ సీతయ్య

తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట అమ్ముకోవడానికి ఐకెపి సెంటర్లలో పోసి నెల రోజులు కావస్తున్న ప్రభుత్వం కొనుగోళ్లు ప్రారంభించాలేదని, మిల్లులు అలాట్మెంట్ చేయలేదని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. శనివారం అన్నారం గ్రామ ఐకెపి సెంటర్‌లో బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని పంటలకు. అన్ని రకాల దాన్యానికి క్వింటాలుకు 500బోనస్ ఇస్తానని చెప్పి మాట మార్చి సన్న దాన్యానికే ఇస్తామని చెప్పి ప్రకటించాడాన్ని తప్పు పట్టారు.అలాగే సన్న దాన్యానికి వేరేచోట. దొడ్డు దాన్యానికి వేరేచోట విడివిడిగా ఐకెపి కేంద్రాలు కేటాయించడం వలన రైతులు ఇబ్బందికి గురౌతున్నారని అన్నారు. పంట పెట్టుబడి కోసం రైతు భరోసా రాకపోవడం వలన ప్రయివేటు వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు చేసి ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేసినారు ప్రజలు ఇకనైనా నిజాలను గ్రహించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి. కాంగ్రెస్ ప్రభత్వనికి సరియైన గుణ పాఠం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ దొంగరి శ్రీనివాస్, మండల నాయకులు బేడాడ రాములు మట్టిపెల్లి వెంకట్, కాదారి దాసు, మాజీ సర్పంచ్ సోమశేఖర్, ప్రవీణ్, బింగి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



# రైతుఋణ మాఫీలో పూర్తిగా విఫలం అయిన రాష్ట్ర ప్రభుత్వం

## ప్రభుత్వ పెద్దలు మాటలు చెప్పటం తప్ప చేతల్లో శూన్యం

## సంవత్సరం దాటిన రుణాలకు బ్యాంకులు అధిక వడ్డీలు, పెనాల్టీలు వేస్తారు

## ఎటు తేల్చని ప్రభుత్వం

## పోకల వెంకటేశ్వర్లు సిపిఐ మండల కార్యదర్శి



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : రాష్ట్రప్రభుత్వం చేస్తానన్న రైతుఋణ మాఫీలో ప్రభుత్వ పెద్దలు, రోజుకో ప్రకటన, రోజుకో సర్వే చేస్తూ, పూర్తి స్థాయిలో ఋణమాఫీ చేయటంలో పూర్తిగా విఫలం అయిందని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. ఈ రోజు గరిడేపల్లి మండల కేంద్రంలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆగస్టు 15వ తారీకు నాటికే పూర్తి స్థాయిలో ఋణమాఫీ చేస్తామని చెప్పి, దసరా, దీపావళి పోయినా నేటికీ అతీ గతీ లేదని ఆయన అన్నారు. రెండు లక్షలకు పైన ఋణం తీసుకున్న రైతులు, ఆ పైన తీసుకున్న పైసలు చెల్లిస్తే ప్రభుత్వ వాటా రెండు లక్షలు వెంటనే వారి ఖాతాలలో జమ చేస్తామని చెప్పటం తప్ప, ఇంతవరకు ఏ ఒక్క రైతు ఖాతాలో పైసలు జమ చేయలేదని ఆయన అన్నారు. ప్రభుత్వం తన వాటా ఎప్పుడు చెల్లిస్తుందనే దాంట్లో కూడా క్లారిటీ లేదని, రైతులు బ్యాంకులనుండి తీసుకున్న రుణాలు సకాలంలో ఏడాది లోపు చెల్లిస్తే, వడ్డీ 4%శాతం మాత్రమే తీసుకుంటారని, ఆ చెల్లించక పోతే రాయితీ రాక పోగా అధిక వడ్డీ రైతులు బ్యాంకులకు చెల్లించాల్సి వస్తుందన్నారు. గత ప్రభుత్వం కూడా ఋణమాఫీ చేస్తామని 5అయిదు సవంత్సరాలు రైతులకు ఆశలు చూపి, చివరికి, కొంతమంది రైతులకు ఋణమాఫీ చేశారని, ఋణ మాఫీ అయిన వారికి కూడా ప్రభుత్వం ఇచ్చిన పైసలు వడ్డీకి కూడా సరిపోక మరిన్ని అప్పులు చేయాల్సి వచ్చిందని, ఈ ప్రభుత్వం కూడా సకాలంలో చేయక పోతే రైతులు మరింత నష్ట పోతారని, రైతుల విషయం లో ప్రభుత్వం రోజుకో మాట చెప్పకుండా, తాను ఇచ్చిన మాటకు కట్టుబడి వెంటనే ఋణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు యడ్ల అంజిరెడ్డి, కడియాల అప్పయ్య, రైతు సంఘం నాయకులు అంబటి గోవిందరెడ్డి, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు పంగ సైదులు పాల్గొన్నారు.

# యాదాద్రిలో కార్తీక మాసం భక్తుల రద్దీ

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి కార్తీక శోభ సంతరించుకుంది. కార్తీక మాసం మొదటిరోజు కావడంతో భక్తులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. వ్రత మండపంలో సత్యనారాయణ స్వామి వ్రతలు నిర్వహించుకుని కొండపైన స్వామి వారిని దర్శించుకుని కార్తీక దీపారాధన చేసుకుంటున్నారు. అలాగే కొండపైన శివాలయంలో పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించుకుంటున్నారు.



### నేడు జరిగే ధర్మ సమాజ్ పార్టీ

# కార్యకర్తల మహా సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

### దామరచర్ల మండల అధ్యక్షులు గద్దల సైదులు



దామచర్ల, మేజర్‌న్యూస్ : ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నవంబర్ 3న ఆదిభట్లలో జరిగే కార్యకర్తల మహా సమ్మేళనన్ని విజయవంతం చేయాలని దామరచర్ల మండల కేంద్రంలో కరపత్రాలు విడుదల చేయటం జరిగింది. ఈ సందర్భంగా దామరచర్ల మండల అధ్యక్షులు గద్దల సైదులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ అణగారిన వర్గాల ప్రజలకు రాజ్యాధికారం కోసం అగ్రకుల రాజకీయాలపై తిరుగుబాటు చేయటానికి 2023 మార్చి 15న డాక్టర్ విశారదన్ మహారాజ్, ధర్మ సమాజ్ పార్టీని స్థాపించడం జరిగింది. స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాల అయితున్న గాని అణగారిన వర్గాల ప్రజలకు విద్యా వైద్యం ఉపాధి భూమి ఇల్లు మౌలిక సదుపాయాలు ఎక్కడ అందటం లేదన్నారు మహా సమ్మేళనం తర్వాత భారీ సామాజిక పోరాటానికి పార్టీ సిద్ధమవుతుందని తెలిపారు అణగారిన వర్గాల ప్రజల జీవితాలు మార్చడానికి ధర్మ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో జన్మించింది అన్నారు. అందుకని పార్టీ నిర్మాణం సమీక్ష భవిష్యత్తు కోసం ధర్మసమాజ్ పార్టీ మహా సమ్మేళనన్ని విజయవంతం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల గ్రామ నాయకులు మాతంగి మల్లికార్జున్ కలిమెళ్ళ రామ్ కుమార్ గంధం దేవేందర్ ఈట నరేష్ గంధం ప్రతాప్ గోపాల్ వెంకటేష్ లక్ష్మణ్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



మోత్కూర్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర తాజా మాజీ సర్పంచుల జాయిం ట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు నవంబర్ 4న తలపెట్టిన చలో హైదరాబాద్ సర్పంచుల పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సర్పంచుల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య శనివారం పిలుపునిచ్చారు. ఈ సంద ర్భంగా రాష్ట్ర సర్పంచుల సంఘం జేఏసీ ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా సర్పంచులకు రావలసిన పెండింగ్ బిల్లులు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని గాంధేయ మార్గంలోపలు నిరసన కార్యక్ర మాలు చేస్తూనే ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం తాజా మాజీ సర్పంచుల సమస్యలను ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. సర్పంచులు గ్రామాలను అభివృద్ధి చేసి అప్పుల పాలయ్యారని, ఆత్మహత్యలు కూడా చేసుకోవడం జరిగిందని అయినా ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదని వాపోయారు. గతంలో పిసిసి అధ్యక్షుడిగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీరాజ్ మంత్రి సీతక్క సర్పంచ్‌లకు న్యాయబద్ధంగా రావలసిన పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని, సర్పంచులను ఇబ్బందికి గురి చేయడం సరి అయినది కాదన్నారు. అధికారంలోకి రాకముందు అనేకసార్లు మాట్లాడినారు కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి గాని, పంచాయతీరాజ్ మంత్రి సీతక్క కాని పెండింగ్ బిల్లులపై స్పందించకపోవడం తెలంగాణ రాష్ట్ర సర్పంచులపై కక్ష సాధింపు చర్యగానే కనబడుతుందని ఆరోపించారు. ఇప్పటి వరకు పలుమార్లు శాంతియుత గాంధీ మార్గంలో ఎంపీడీవో నుండి, గవర్నర్, ఎమ్మెల్యేల నుండి, మంత్రులు, ముఖ్య మంత్రి వరకు ప్రభుత్వానికి అనేకమార్లు విన్నవించుకున్నామని తెలిపారు. ప్రభు త్వం సర్పంచుల పట్ల కక్ష సాధింపు చర్య, నిర్లక్ష్యం చేస్తున్నందు వల్లనే నవంబర్ 4న పెద్దమ్మ గుడి బంజరాహిల్స్‌లో చలో హైదరాబాద్ పోరుబాట చేపట్టామన్నారని చెప్పారు. భవిష్యత్తు కార్యాచరణ నిర్వహిస్తామని, రాష్ట్రంలో అన్ని గ్రామాల సర్పంచులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

### తెలంగాణ రాష్ట్రంలో అన్ని గురుకుల పాఠశాలలు, కళాశాలలు

# విద్య వ్యవస్థలో నాణ్యమైన భోజనం అందించాలి

దామచర్ల, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో అన్ని గురుకుల పాఠశాలలు, కళాశాలలు విద్య వ్యవస్థలో నాణ్యమైన భోజనం అందించేలా డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచిన గౌరవనీయులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ దామరచర్ల టిజిటిడబ్ల్యూయు ఆర్‌జెసి కాలేజీ బాయ్స్, ఉద్యోగులు విద్యార్థులు గౌరవ ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలుపుతూ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కళాశాల లెక్చరర్స్ విద్యార్థులు ఉపాధ్యాయుల బృందం చిరంజీవి కరుణాకర్ రెడ్డి మాత్రు నాయక్ నరేందర్ నాన్ టీచింగ్ నూకల నాగేశ్వరరావు పాల్గొన్నారు. డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచిన గౌరవనీయులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ దామరచర్ల టిజిటిడబ్ల్యూయుఆర్‌జెసి కాలేజీ బాయ్స్, ఉద్యోగులు విద్యార్థులు గౌరవ ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలుపుతూ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కళాశాల లెక్చరర్స్ విద్యార్థులు ఉపాధ్యాయుల బృందం చిరంజీవి కరుణాకర్ రెడ్డి మాతృనాయక్, నరేందర్ నాన్ టీచింగ్ నూకల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారుల దినోత్సవం

### వినియోగదారుల

### కరెంటు సమస్యలు ఉంటే తెలియపరచండి

హాలియా, మేజర్‌న్యూస్ : ఆదివారం ఉదయం 9.30 గంటల నుండి 12:30 గంటల వరకు మన హాలియా సబ్ డివిజన్ ఆవరణలో విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ఏర్పాటు చేయడం జరుగుతుంది. హాలియా సబ్ డివిజన్ పరిధిలోని హాలియా, నిడమనూర్, పెద్దవూర, తిరుమలగిరి సాగర్, నాగార్జునసాగర్ మండలాలకు సంబంధించిన విద్యుత్ వినియోగదారులు తమ యొక్క విద్యుత్ సమస్యలు అధికారుల దృష్టికి లిఖితపూర్వకంగా తీసుకోపడుతుంది. ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సమస్యలను పరిష్కరించుకోగలరని తెలియపరుస్తున్నాం.

# సోషల్ సర్వీసెస్ ఎక్సలెంట్ అవార్డు అందుకున్న నాగన్న గౌడకు సన్మానం

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : ఇటీవల హైదరాబాద్‌లో ఇందిరా కళావేదిక ఫ్రెండ్స్ మినిస్ట్రీ వారిచే సోషల్ సర్వీస్ ఎక్సలెంట్ అవార్డు గ్రహీత అయిన పట్టణానికి చెందిన ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్‌ను మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షురాలు ఇట్టిమల్ల సువార్త మధు, కార్యదర్శి రాగం లింగయ్య ఆధ్వర్యంలో శనివారం శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల రేషన్ డీలర్లు ధన మూర్తి, అజ్మతుల్లా, విజయ్ కుమారి, నాగేశ్వరరావు, శివ లీల, సుబ్బరాజు, కాశయ్య వీరలక్ష్మి, అచ్చిరెడ్డి, సత్యవతి ఇందిరా పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

మోత్కూర్, మేజర్‌న్యూస్ : ఆయిల్ పామ్ సాగుతో తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందవచ్చని ఆలేరు సహాయ వ్యవసాయ సంచాలకులు డి.పద్మావతి అన్నారు. శనివారం మండలంలోని పాలడుగు గ్రామంలో ఆయిల్ పామ్ నర్సరీని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు తక్కువ శ్రమ ఉండటం వల్లన అంతర పంటలు సైతం వేసుకోవచ్చున్నారు. అలాగే చీడ పీడ బేదద ఉండదన్నారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటిన 4వ సంవత్సరం నుండి 30 సంవత్సరాల వరకు పంట దిగుబడులతో పాటు మార్కెటింగ్ సదుపాయం కలదని, ప్రస్తుతం ఆయిల్ పామ్ టన్ను ధర రూ.19,142లు ఉందన్నారు. ఆమె వెంట మండల వ్యవసాయ అధికారిణి వడ్డెమాను కీర్తి, ఏఇఓలు అంబటి వేణు, ముప్పిడి అశోక్, తుంగ గోపీనాథ్, ఆయిల్ పామ్ క్షేత్రాధికారిణి మమత, నర్సరీ ఇంచార్జి పురుషోత్తం, మధు తదితరులు ఉన్నారు.

# దేవాలయాల్లో కార్తీక పూజలు ప్రారంభం

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల కేంద్రంలో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో కార్తిక మాసం సందర్భంగా శనివారము భక్తులు వివిధ దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాల్ వెంకటేశ్వర్‌నగర్‌లోని కొండపైన ఉన్న వెంకటేశ్వర స్వామికి భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా స్థానిక రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శివలింగానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. రామలింగేశ్వర స్వామి దేవాలయం శివన్నామస్మరణతో మారి మ్రోగి పోయింది. పోలేపల్లి రాంనగర్ చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొప్పుల రాములు వెంకటేశ్వర స్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ గ్రామాల ప్రజలు, వ్యాపారస్తులు తదితరులు ఉన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను వెంటనే చేపట్టాలి

### సిపిఎం డిమాండ్

వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని చిత్తాపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రమును సిపిఎం బృందం పరిశీలించ ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు మాట్లాడుతూ చిత్తాపురం గ్రామంలో మార్కెట్ లో నిలువ ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేసారురైతులు మార్కెట్లలోకి ధాన్యాన్ని తీసుకువచ్చి నెలలు గడుస్తున్న ప్రభుత్వం నేటికీ కొనుగోలు చేయకపోవడం తో అకాల వర్షం వల్ల ధాన్యం మొత్తం తడిసి రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా తడిసిన ధాన్యాన్ని ఏ గ్రేడ్ కిందనే కొనుగోలు చేయాలని చిత్తాపురం గ్రామంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని చిత్తాపురం గ్రామ రైస్ మిల్ కు కేటాయించకుండా వలిగొండ మిల్లుకు కేటాయించారని దీంతో రైతులు కొంత ఇబ్బంది పడుతున్నారని లారీల కొరత లాంటి అనేక సమస్యలతో దాన్యం కొనుగోలు సక్రమంగా జరగాయని వెంటనే చిత్తాపురం గ్రామంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని చిత్తాపురం రైస్ మిల్ కు కేటాయించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా ప్రభుత్వం రైతులకు దొడ్డు వడ్లు సన్నం వడ్లకు ఇస్తానన్న 500 రూపాయల బోనస్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం చిత్తాపురం శాఖ కార్యదర్శి ఏటేల్లి నరసింహ,గోపరాజుపల్లి శాఖ కార్యదర్శి ఏనుగుల నరసింహ నాయకులు నాయకులు భూపతి రాములు,కందుల మచ్చగిరి,సర్వే వంశీ,ఏటేల్లి యాదయ్య,పద్మా రెడ్డి,రైతులు తదితరులు పాల్గొన్నారు

### 10, 11 తేదీలలో వలిగొండలో జరిగే

# డివైఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

### కవిడే సురేష్ డివైఎఫ్ఐజిల్లా ఉపాధ్యక్షులు

వలిగొండ, మేజర్‌న్యూస్ : ఈనెల 10,11 తేదీలలో వలిగొండ మండలకేంద్రంలోని శివశక్తి ఫంక్షన్ హాల్‌లో జరిగే యువజన సంఘం డివైఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కవిడే సురేష్ యువకులకు పిలుపునిచ్చారు. శనివారం మండలపరిధిలోని గోకారం గ్రామంలో సంఘం సమావేశం నిర్వహించి అనంతరం మహాసభల ప్రచార కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్బంగా సురేష్ మాట్లాడుతూ ఎన్నికల ముందు పాలక పార్టీలు అనేక వాగ్దానాలను ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని పూర్తిగా విస్మరించాయని నరేంద్ర మోడి నేను అధికారంలికి వస్తే ఎటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పారు. కానీ బిజెపి అవలంబించే యువజన వ్యతిరేక విధానాల వలన ఉన్న ఉద్యోగాలు కోల్పోయి కొట్లది మంది యువకులు నిరుద్యోగులు అయ్యారని వారు అవేదన వ్యక్తం చేశారు. ఉపాధి లేని నిరుద్యోగులకు నెలకు 5016 రూపాయల నిరుద్యోగభృతి ఇస్తానని చెప్పిన హామీ నీటి మాటగానే మిగిలిపోయిందని, నిరుద్యోగ యువకులకు వృత్తిపరమైన నైపుణ్యం పెంపొందించేదుకు శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేసి యువతకు ప్రభుత్వం వైపు నుండి తగిన ప్రోత్సాహం అందించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం అని చెప్పు యువతను నట్టెట్లో ముంచిందని నేటి కాంగ్రెస్ ప్రబత్వం అయినా యువత సంక్షేమం పైన చిత్తశుద్ధతో ఉండాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షకార్యదర్శులు దేశపాక బాబు, అనగంటి గణేష్, దేశపాకరవి, రావులమహేష్, కవిడేసుధాకర్, సిరిపంగి ఎల్లయ్య, తుర్కపల్లి సాయి, బుడిగే వెంకటేశ్, మల్లేష్, ఉపేందర్, రావులశ్రీకాంత్, నారి చందు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత వైద్యం అందించడం ప్రభుత్వం బాధ్యత

## పౌర స్పందన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు సుంకర క్రాంతి కుమార్



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : ప్రజలందరికీ ఉచిత వైద్యం అందించడం ప్రభుత్వం బాధ్యత అని పౌర స్పందన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు సుంకర క్రాంతి కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో జరిగిన పౌర స్పందన వేదిక ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రజలందరికీ ఉచిత గుండె పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతిరోజు ఎక్కడో ఒక చోట వయస్సుతో సంబంధం లేకుండా గుండెపోటుతో ప్రాణాలు కోల్పోతున్నార న్నారు. గుండెపోటు మరణాలు అరికట్టాలంటే ప్రభుత్వమే బాధ్యతగా గ్రామాలు పట్టణాలు ఉచిత గుండె, బీపీ షుగర్‌తో పాటు ఇతర వైద్య పరీక్షలు నిర్వహించి ప్రజల ప్రాణాలను కాపాడేందుకు శ్రద్ధ చూపాలన్నారు. కరోనాకు తీసుకున్న వ్యాక్సినే కారణమని చెబుతున్న ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడంలో నిర్లక్ష్యంతో పాటు ఆర్థిక భారంతో అధిక మంది ప్రజలు పరీక్షలకు మొగ్గుచూపుటం లేదన్నారు. ప్రభుత్వమే బాధ్యతగా ఆరోగ్యపరీక్షల నిర్వహణ చేపట్టడం ద్వారా మరణాలను అరికట్టవచ్చున్నా రు. ప్రభుత్వం వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఆరోగ్య పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో పౌర స్పందన వేదిక డివిజన్ అధ్యక్షులు శ్రీరాముల ఆంజనేయులు పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, డివిజన్ ఉపాధ్యక్షుడు నందిగామ రత్నకుమార్, కొప్పు రామకృష్ణ పాల్గొన్నారు.

# ప్రజాపోరాటాల ద్వారా ప్రజల సమస్యలు పరిష్కారం




హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : ఎర్రజెండా నీడలోనే ప్రజా పోరాటాల ద్వారానే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మిన వ్యక్తి కామ్రేడ్ పాశం నరసయ్యని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. పట్టణానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపిటిసి కామ్రేడ్ పాశం నరసయ్య శనివారం కౌండిన్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సంస్మరణ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కామ్రేడ్ నరసయ్య ఈ ప్రాంతంలో సిపిఎం పార్టీ నిర్వహించిన ప్రజా పోరాటాలలో పాల్గొని ఎంపీటీసీగా గెలిచి పట్టణాభివృద్ధిలో భాగస్వాములు అయినారన్నారు. అనంతరం పలువురు కాంగ్రెస్, సిపిఐ నాయకులు మాట్లాడుతూ పోషణ నరసయ్యను పూర్తిగా తీసుకొని భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు నిర్మిద్దామన్నారు. కామ్రేడ్ పాశం నర్సయ్య చిత్రపటానికి పలు పార్టీల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సంస్కరణ సభ కార్యక్రమంలో నాగారపు పాండు, తన్నీరు మల్లికార్జున్, యరగని నాగన్న, గొట్టే రామయ్య, మామిడి వెంకటేశ్వర్లు, పారేపల్లి శేఖర్ రావు, నెమ్మాది వెంకటేశ్వర్లు, యల్లావుల రాములు, రామరాజు, వీరబాబు, పల్లె వెంకట్ రెడ్డి, దుగ్గి బ్రహ్మం, శీలం శ్రీను, యాకూబ్, అనంత ప్రకాష్, నగేష్ సైదులు, పోసనబోయిన హుస్సేన్, వీరమల్లు, మురళి పాల్గొన్నారు.

# సిపిఎం మండల కార్యదర్శిగా హుస్సేన్ రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నిక




హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని అమరవరం గ్రామంలో శనివారం సిపిఎం పార్టీ ఎనిమిదవ మండల మహాసభలో రెండవసారి సిపిఎం మండల కార్యదర్శిగా పోసనబోయిన హుస్సేన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హుస్సేన్ సిపిఎం మండల కమిటీ సభ్యులుగా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా, మత్స్య కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శిగా పనిచేస్తూ మండల కార్యదర్శిగా సీపీఎం రెండోసారి ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించేందుకు కృషి చేస్తానన్నారు. సిపిఎం మండల మహాసభలో మండల కమిటీ సభ్యులుగా తంగేళ్ళ వెంకటచంద్ర, నూకల లక్ష్మీ నరసమ్మ, కొప్పుల నాగమ్మ చందాల బిక్షం, పిన్నపురెడ్డి వెంకట్ రెడ్డి, సిద్దిల వెంకటయ్య, కాసిం, సైదా, నరసింహాచారి, గోపి, వీరస్వామి, గోపి, సైదులు, వెంకటేశ్వర్లను ఎన్నుకున్నారు.

# కష్ట జీవుల రాజ్యం కమ్యూనిస్టుల లక్ష్యం




హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : కష్టజీవుల రాజ్యం కమ్యూనిస్టుల లక్ష్యమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు.శనివారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ సిపిఐ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కారల్ మార్క్స్ కమ్యూనిస్ట్ భావజాలంతో ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ అన్నారు. ఈనెల 9వ తేదీన పట్టణంలో సిపిఐ 100 సంవత్సరాల ఆవిర్భావ వేడుక నిర్వహించనున్నట్టు తెలిపారు. భారతీ య సమాజంలో వివిధ వర్గాల ప్రజల ఆకాంక్షలను, పేద ప్రజల కష్టాల నుండి కాపాడింది సిపిఐ పార్టీ అన్నారు. దేశ ప్రజలకు ప్రశ్నించడం, ఉద్యమించడం, ప్రజా ఉద్యమాలకు ఊపిరి అందించడం నేర్పింది కూడా సిపిఐ అని తెలిపారు. దేశంలో సిపిఐ నాయకులు కార్యకర్తలు అనేక నిర్బంధాలను, కేసులను, లెక్క చేయకుండా కష్టజీవుల పక్షాన నిలిచింది ఎర్రజెండా అన్నారు. చరిత్రలో ఎన్నో పోరాటాలు అందులో ముఖ్యమైనది తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం లక్షలాది మంది రైతులను ఉద్యమ బాట పట్టేలా చేసింది కమ్యూనిస్టులే అన్నారు. కమ్యూనిస్టుల గతం ఎంత ఘనంగా ఉన్నా, భవిష్యత్ పై ఎన్ని విమర్శలు చేసినా కమ్యూనిస్టులు తమ ఆత్మవిశ్వాసాన్ని కోల్పోరని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లేశ్వరి, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి దొంతగని సత్యనారాయణ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు యల్లావుల రమేష్ పాల్గొన్నారు.

## నేడు హుజూర్‌నగర్ నియోజకవర్గంలో

# మంత్రుల పర్యటన

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : నియోజకవర్గంలోని గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిలు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం హుజూర్‌నగర్ పట్టణ పరిధిలోని ఫణిగిరి రామస్వామి గట్టు వద్ద నిర్మిస్తున్న గృహాలను మంత్రులు పరిశీలించ నున్నన్నట్లు మంత్రి ఉత్తమ్ కార్యాలయ అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

## మూసిలో గల్లంతై

# మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



వలిగొండ, మేజర్‌న్యూస్ : మూసిలో ప్రమాదవశాత్తు మూసిలో గల్లంతై మృతి చెందిన చిన్నారుల కుటుంబాలను శనివారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరామర్శించారు దీపావళి పండుగ రోజున ఇలాంటి ఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరమని ఎమ్మెల్యే అన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మృతి చెందిన చిన్నారుల కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఒక్కొక్కరికి 50 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు వలిగొండ పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య నాయకులు గరిసె రవి బత్తిని సహదేవ్ బత్తిని లింగయ్య, కొండూరు భాస్కర్, కాసుల వెంకన్న, కొండూరు సాయి, కుందారపు కొమురయ్య, పబ్బు సురేందర్, చిలుగూరు సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలును వెంటనే చేపట్టాలని ధర్నా

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : రైతులు ఆరుగాలాలు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేపట్టాలని శనివారము భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని భువనగిరి చౌరస్తా వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూరైతులు 35 రోజుల నుంచి వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి, పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తీసుకువచ్చి ఆరపోసి కుప్పలుగా కోసి సిద్ధంగా ఉంచారన్నారు. వర్షం ప్రభావంతో ధాన్యం తడవడం రైతులు మళ్లీ ఎండబెట్టడం జరుగుతుందని ఇంతవరకు ధాన్యం కొనుగోలను చేపట్టకపోవడం ప్రభుత్వం రైతులపై నిర్లక్ష్యంగా కొట్టొచ్చినట్లు కనిపిస్తుందన్నారు. ధాన్యం కొనుగోలును వెంటనే చేపట్టకపోతే కలెక్టరేట్ వద్ద అఖిలపక్ష పార్టీలతో రైతులతో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరము మండల తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి డిప్యూటీ తాసిల్దార్ నాగేశ్వర్ రావుకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వాక వెంకటేష్ యాదవ్,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సీత వెంకటేశం,సామ రవీందర్ రెడ్డి ,బత్తుల శ్రీశైలం గౌడ్, ముత్యాల మహిపాల్ రెడ్డి,నోముల మాధవరెడ్డి, చిలువేరు బాల నరసింహ, గునిగంటి మల్లేష్ గౌడ్, చేరాల నరసింహ, ప్రదీప్ రెడ్డి,వంగూరి పెంటయ్య, జినుకల యాదగిరి, మహేష్, తంతరపల్లి వెంకటేష్, మన్నె పద్మా రెడ్డి, అయితే రాజు బిక్షపతి, బాల్ రెడ్డి, మక్బూల్, రేవల్లి శ్రీను, సంపత్, ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# కార్తీక మాసం వ్రతాలకు అంతా సిద్ధం

## ఈవో భాస్కరరావు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట దేవస్థానంలో కార్తీకమాసం ప్రత్యేక పూజలకు వ్రతాలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామని దేవస్థానం ఈవో భాస్కర రావు తెలిపారు. కార్తిక మాసం అంటేనే శివకేశవుల పూజలకు ప్రత్యేకమని అన్నారు. శివ కేశవుల నిలయంగా ప్రత్యేకతను సంతరించుకున్న దేవస్థానం యాదగిరిగుట్ట అని అన్నారు. కార్తీక మాసం సందర్భంగా యాదగిరిగుట్టలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు చేయించుకునే భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసామన్నారు. తెల్లవారుజాము నుండి రాత్రి వరకు ప్రత్యేక బ్యాచ్‌లుగా వ్రతాలు చేయించుకునే అవకాశం ఏర్పాటు చేశా మన్నారు. ఒక జంటకు 800 రూపాయల టికెట్ మీద కుటుంబాన్ని అనుమతి స్తున్నామని తెలిపారు. భక్తులకు అందరికీ అందుబాటులో ఉండే విధంగా టికెట్లు రేట్లు నిర్ణయించామని తెలిపారు. ఈ టికెట్ రేట్లు ఆన్లైన్లో కూడా ఉన్నాయని అన్నా రు. ఆన్‌లైన్‌లో దేవస్థానం పూజలకు సంబంధించిన అన్ని రకాల టికెట్లను అందు బాటులో ఉంచామని తెలిపారు. కొండపైన భక్తులు కార్తిక దీపాలు వెలిగించుకునే సౌకర్యం కూడా ఏర్పాటు చేశామని చెప్పారు. అదే విధంగా అఖండ దీపం వద్ద నూనె పోసి అఖండ దీపాన్ని దర్శించుకునే అవకాశాన్ని కూడా కల్పించామని ఆయన తెలిపారు. ఈ కార్తీకమాసం పూర్తయ్యే వరకు దేవస్థానంలో అధికారులు, సిబ్బంది ఎవరికి సెలవులు ఇవ్వడం లేదని, దేవస్థానం సిబ్బంది అధికారులు అందరూ పూర్తిస్థాయిలో విధులకు హాజరై భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవ కుండా కృషి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్తీకమాసంలో భక్తులు మరింత పెద్ద ఎత్తున దేవస్థానానికి వచ్చేలా వారు ఇక్కడ స్వామివారిని దర్శించుకుని కార్తీకమాస పూజలు నిర్వహించుకునేలా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున యాదగుట్టకు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని కార్తిక మాస ప్రత్యేక పూజల్లో పాల్గొనాలని ఆయన కోరారు.

# భద్రావతి భావనా ఋషి దేవాలయానికి విరాళం



మేళ్లచెరువు, హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ : సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవస్థానము నందు నూతనముగా నిర్మిస్తున్న మార్కండేయ సహిత బద్రావతి భావన రుషి దేవాలయమునకు 1,25,000/ విలువచేసే రాతి ధ్వజ స్తంభాన్ని మేళ్లచెరువు వాసి జి.యస్.ఆర్ రియాల్టర్ గజ్జెల శంకర్ రెడ్డి ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో గజ్జెల శంకర్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయమునకు రాతి ధ్వజ స్తంభాన్ని ఇవ్వటంలో తనకు ఎంతో సంతోషంగా ఉన్నదని, పద్మశాలి అందరూ ఇలాగే ఐక్యతగా ఉండి అందరితో పనులు చేయించుకోవాలని నవంబర్ 18వ తారీకున జరిగే దేవాలయ ప్రతిష్ట, కీర్తిధ్వజ ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్టలన్నీ పద్మశాలీలందరూ ఐక్యతతో, సంతోషంతో, భక్తి భావంతో జరుపుకోవాలని పద్మశాలీలకు పలు సూచనలు చేశారు. పద్మశాలీయులందరూ గజ్జల శంకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. రాబోయే రోజుల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయాలని గజ్జల శంకర్ రెడ్డిని పద్మశాలీలు కొనియాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ సామిలేటి రంగారావు, మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు మిట్టకోలు సాయికుమార్, గ్రామ అధ్యక్షులు అవ్వారు రాజు, పద్మశాలి కుల బాంధవులు ఎలమంద, రమేష్, వీరలింగం, శ్రీను, గణేష్, శివ, మధు, చందు, నరసింహారావు, నరేష్, వెంకట్, సురేష్, శ్రీనివాస్, అంజి పాల్గొన్నారు.

# పర్యవేక్షణ అసలు లోపం..!




### ఐసిడిఎస్‌ను వేధిస్తున్న సూపర్ వైజర్ కొరత

### - పక్కదారి పడుతున్న అంగన్ వాడీ సరుకులు

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : అంగన్ వాడీ కేంద్రాల ద్వారా సరఫరా అవుతున్న పౌష్టికాహారం పక్క దారి పడుతుంది.మరో వైపు నాణ్యత లోపిస్తోంది . కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా ఫలితం లేకపోతోంది.పర్యవేక్షణ కొరవడు తోంది. ఎప్పటికప్పుడు కేంద్రాలను పర్యవేక్షించాల్సిన సూపర్ వైజర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. శాలిగౌరారం మండలానికి సూపర్ వైజర్స్ లేకపోవడంతో మరొక చోట పని చేస్తున్న వారిని ఇంచార్జిగా నియమించారు. తగినంత మంది పర్యవేక్షణ అధికారులు లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.ఏళ్ల తరబడి సేవలందిస్తున్న అంగన్‌వాడి కార్యకర్తలకు గుర్తింపు లేదు. తీవ్ర పని భారంతో సతమతమవుతున్నారు. అర్హులైన అంగన్ వాడీ కార్యకర్తలకు సూపర్ వైజర్ పదోన్నతి కల్పించాలన్న డిమాండ్ ఎప్పటి నుంచో ఉంది. పదేళ్ల సర్వీస్ పూర్తయిన వారు, అర్హతలు ఉన్న వారు జిల్లాలో వందల సంఖ్యలో ఉన్నారు. ఇతర ప్రభుత్వ ఉద్యోగాల్లో సీనియార్టీటీ ఆధారంగా ఎటువంటి పరీక్షలు లేకుండానే పదోన్నతులు కల్పిస్తుంటారు. కానీ ఐసిడిఎస్‌లో మాత్రం వయస్సు పరిమితి విధించి పరీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న సూపర్ వైజర్ పోస్టులను భర్తీ చేస్తే పర్యవేక్షణ మెరుగు పడుతుంది. కానీ ప్రభుత్వం దృష్టి పెట్టక పోవడం విమర్శలకు తావిస్తోంది.

**సిబ్బంది కొరత వాస్తవమే**

**(నకిరేకల్ సిడిపిఓ ఆగా అస్రా అంజుమ్)**

ఐసిడిఎస్‌లో సూపర్ వైజర్ల కొరత వాస్తవమే. ఈ విషయం ఉన్నతాధికారులకు తెలియజేశాం. త్వరలో సూపర్ వైజర్ల నియామకానికి అవసరమైన చర్యలు తీసుకుంటాం. సమస్యకు పరిష్కార మార్గం చూపిస్తాం.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## - ఎమ్మెల్యే మందుల సామేలు



అడ్డగూడూరు, మేజర్‌న్యూస్ : రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందలు సామేలు అన్నారు. శనివారం మండలకేంద్రంతో పాటు మండలంలోని ధర్మారం, డి.రేపాక, చౌళ్ళరామారం, కోటమర్తి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతుల ఆరుగాలం శ్రమించి పండించిన వరి పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని ప్రభుత్వం కల్పించిన మద్ధతు ధర (ఏ) గ్రేడ్ రకానికి రూ. 2,320, (బి) గ్రేడ్ రకానికి రూ. 2300లు పొందాలన్నారు. సన్నరకం వరి పంటను పండించిన రైతులను ప్రభుత్వం ప్రోత్సహించేందుకు క్వింటాలకు రూ. 500లు బోనస్ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చే ధాన్యంలో తే, తాలు లేకుండా ఉండాలని అన్నారు. కొనుగోలు కేంద్నాల వద్ద రైతులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను అదేశించారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ నిరంజన్‌రెడ్డి, డీఆర్డీవో ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ చంద్రయ్య, ఎంపీడీవో శంకరయ్య, మండల వ్యవసాయ అధికారి పాండురంగాచారి, ఆర్ఐ ఉపేందర్, డిపిఎం సునిల్‌రెడ్డి, ఏపీఎం వెంకటేశ్వర్లు, ఏఈవోలు నవనీత, దయాకర్, అక్షర, సీసీలు యాదయ్య, ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు లింగయ్యయాదవ్ ఆయా గ్రామాల సంఘ బందం అధ్యక్షకార్యదర్శులు, కాంగ్రెస్ నాయకులు చిరంజీవి, జోజి, వెంకట్‌రెడ్డి, సత్యనారాయణ, రవీందర్‌రావు, గంగరాజు, సైదులు, సాగర్, బాలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు టైబెల్టు, షూస్ అందజేయడం హర్షనీయం



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు షూస్, టైబెల్టు, ఐడి కార్డులు అందజేయడం అర్షనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నరసింహారావు అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలోని యుపిఎస్ పాఠశాలలో గ్రామానికి చెందిన యువకులు గోనె విజయ్, లింగాల సత్యం, కొన్నే కరుణాకర్ విద్యార్థులకు షూస్, టైబెల్టు, ఐడి కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని అన్నారు. అదే పాఠశాలలో చదివి మంచి ప్రయోజకులై పాఠశాలకు అభివృద్ధికి కృషి చేయడం సంతోషకరమైన విషయమని అన్నారు. యువత ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ కొన్నే మౌనిక, ఉపాధ్యాయులు, గ్రామ యువకులు పి.మహేష్, పి.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పచ్చని పకృతితో ఆరోగ్యానికి రక్షణ

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : శాలిగౌరారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణ అంతా పచ్చని చెట్లతో ఆహ్లాదకర వాతావరణం అలుముకుంది. ఈ చెట్లు వైద్యశాలకు వచ్చే రోగులకు చక్కటి ఆక్సిజన్‌ను అందిస్తున్నాయి. దూర ప్రాంతల నుంచి వచ్చే రోగులు ఆసుపత్రి ఆవరణలోని చెట్ల కింద కూర్చొని సేదతీరుతున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో వివిధ రకాల పూల మొక్కలు, కొబ్బరి, నిమ్మ, చింతచెట్లతోపాటు పూల మొక్కలు వేసి పచ్చని తోరణంలాను తీర్చిదిద్దారు. నిత్యం ఇక్కడకు 100 నుంచి 150 మంది రోగులు వచ్చి వెళుతుంటారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీటీసీ సరిత నగేష్



మఠ్రిగూడ, మేజర్‌న్యూస్ : మండలంలోని మేటి చందాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పందిరి యాదగిరి తండ్రి పందిరి నరసింహ శనివారం ఉదయం 10.30కి అనారోగ్య రీత్యా అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న నామాపురం మాజీ ఎంపిటిసి ఊరిపక్క సరిత నగేష్ పార్థివ దేహానికి పూలమాల అర్పించారు. మృతుడి కుటుంబానికి వారు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు లపంగి బిక్షం ఉన్నారు.